31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 22 ఫిబ్రవరి 2026 పేజీలు : 8



### పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**-జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 21 :** జగిత్యాల జిల్లాలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎస్సెసి పరీక్షల విధులు నిర్వహించే సూపరింటెండెంట్లకు డిపార్ట్మెంటల్ అధికారులకు, మండల విద్యాధికారులు(20) కేటాయించబడిన × సియస్(68) లు మరియు డీఓ(68) లు, కస్టోడియన్లు (8), వాహన ఇంచార్జిలు (20) శిక్షణ కార్యక్రమం శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షలు ఎలాంటి లోపాలు లేకుండా జరగాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి చరవాణి ల అనుమతి ఇవ్వకూడదని, ప్రతిఒక్కరు ఐడి కార్డు వేసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, కూర్చోవడానికి సరిపడా బెంచీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత -2లో



### అన్ని శాఖల సమన్వయంతో

## బ్రహ్మోత్సవాలు నిర్వహించాలి

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 21:** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అన్ని శాఖల సమన్వయంతో వైభవంగా నిర్వహించాలని బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శనివారం అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా గోదావరి నదిలో పారిశుద్ధ్య పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాగు నీటి విషయంలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి మంత్రి ఆదేశించారు. కల్యాణం జరిగే చోట ఉన్న పోల్స్ తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి కర్యాలు కలగ కుండా ఆర్టీసీ బస్సులు రాత్రి, పగలు తేడా లేకుండా అందుబాటులో బస్సులు నడిపించాలని మంత్రి ఆదేశించారు.



-2లో

### సీనియర్ సిటిజన్ల

## సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 21: సీనియర్ సిటిజెన్ల సంక్షేమానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ఆ సంఘాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. అనంతరం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రూపొందించిన వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం, పెన్షనర్స్ సర్వీస్ రూల్స్ పుస్తకాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో రూ. కోటి రూపాయలతో తారకరామ నగర్ లో ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశామని, అలాగే జగిత్యాల పట్టణ బై పాస్ రోడ్ లో డే కేర్ సెంటర్ ఏర్పాటు జరిగిందని, అందులో సీనియర్ సిటిజెన్లకు ఉచితంగా

-2లో

### స్పోర్ట్స్ సెంటర్లను

## యువత వినియోగించుకోవాలి

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 21:** స్పోర్ట్స్ సెంటర్లను యువత వినియోగించుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ది స్పోర్ట్స్ ఎరీనా క్రికెట్ బాక్స్ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సమిల్ల వాణీ శ్రీనివాస్ లు ప్రారంభించగా, గ్రాండ్ షటిల్ బాక్స్ ను మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని, యువత తమకు అందుబాటులో ఉన్న స్పోర్ట్స్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పెద్దూరు స్వతంత్ర మహేష్, స్పోర్ట్స్ సెంటర్ నిర్వాహకులు దొండపాటి జనార్ధన్ రెడ్డి సరళ, తెలంగాణ రాష్ట్ర బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, అనుమల్ల రమేష్, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్, బండి సత్యం, అత్తినేని రాజేంద్రప్రసాద్,వేముల సురేందర్, బ్రాహ్మణపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**మొదటి పేజీ తరువాయి...** అల్పాహారం, వైద్య సేవలు, వినోద కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. హరి అశోక్ కుమార్ వినతి మేరకు పెన్షనర్ల సమస్యల పరిష్కారంకు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళు తానన్నారు.. వయో వృద్ధుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతున్న సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ ఉపాధ్యక్షులు పి.అశోక్ రావు, కోశాధికారి వి. ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి ఎం. డి. యాకూబ్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివా నందం, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, నాయకులు కొక్కుల ఆంజనేయులు,నాయిని సంజీవ రావు, సత్యనారాయణ,బాలయ్య, కట్ట గంగాదర్,కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత కాకముందే పనులు ముగించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21. :** ఉపాధి హామీ పనులను ఎండ తీవ్రత కాకముందే పనులు ముగించాలి అని ఎంపీడీవో సాదినేని ప్రియాంక అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో శనివారం ఆమె పనులను పరిశీలించారు. వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ ఏలువాక సతీష్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ఉదయాన్నే పనులు ప్రారంభించి ఎండ తీవ్రత కాకముందే పనులు పూర్తి చేసుకొని తమ తమ ఇండ్లకు వెళ్లాలని సూచించారు. కొలతల ప్రకారం పూర్తి చేసిన వారికి 350 రూపాయలు వేతనం చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పనులు చేసే సమయంలో కూలీలకు త్రాగునీటి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించాలని ఎఫ్ఎ సతీష్ ను ఆదేశించారు. ఉపాధి హామీ పాత పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఎండ తీవ్రతకు గురి కాకుండా కూలీ లు జాగ్రత్త పడాలని అన్నారు. వాంతులు విరోచనాలు కాకుండా ముందస్తుగా ఓఆర్ఎస్ దగ్గర పెట్టుకోవాలని అన్నారు. ప్రతికూలి ఉపాధి పొందాలని సూచించారు.

## కార్పొరేటర్ ఆకుల నర్మదా నరసన్నకు ఘన సన్మానం



**చురకలు విలేఖరి కరీంనగర్ :** కరీంనగర్ లోని 11 డివిజన్ చెందిన కార్పొరేటర్ ఆకుల నర్మద నరసన్నను శనివారం పలువురు శనివారం ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున డివిజన్ నాయకులు ప్రజలతోపాటు పలువురు తరలివచ్చి శాలువాలతో సత్కరించారు. భగత్ నగర్ రోడ్ లో ఉన్న లెజెండ్ ఐఐటి స్కూల్ చైర్మన్ రాజన్న తన సిబ్బందితో కలిసి వచ్చి ఆకుల నర్మదా నర్సన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాపికలు పూల బోకెలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆకుల నర్మద నరసన్న మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యజమాన్యాల సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. రాజేందర్ రావు నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ప్రవేటు పాఠశాలల యాజ మాన్యాల సమస్యను తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని తీర్చడానికి తమ వంత కృషి చేస్తామని ఆకుల నర్మదా నర్సన్న తెలిపారు.

### అన్ని శాఖల సమన్వయంతో

# బ్రహ్మోత్సవాలు నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి....** బ్రహ్మోత్సవాలకు అవసరమైన నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాలు పూర్తి అయ్యే వరకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. వచ్చే ఏడాది జరిగే పుష్కరాలకు ప్రభుత్వం ఇప్పటి నుంచే కసరత్తు చేస్తోంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మేడారం జాతరకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశారని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు సైతం నిధుల విడుదలకు ప్రణాళిక సిద్ధం చేశామని మంత్రి తెలిపారు.గోదావరి పుష్కరాలను విజయం చేయడానికి సలహాలు సూచనలు చేయాలని మంత్రి కోరారు. ధర్మపురి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నానని మంత్రి తెలిపారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీఈడీ డీఈడీ కళాశాల ఏర్పాటు చేస్తానని మంత్రి అడ్లూరి తెలిపారు. ఎస్సీ ఎస్టీ వర్గాలను విద్యా వంతులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే పుష్కరాలకు బ్రహ్మోత్సవాలు సెమీ ఫైనల్ గా భావించాలని కలెక్టర్ అన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్కింగ్ స్థలాల్లో భక్తులకు విద్యుత్ లైట్స్, మూత్ర శాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ గోదావరి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లతో పాటు ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సీసీ వాలంటీర్ల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. బాలింతలు చిన్నారులకు పాలు ఇవ్వడానికి ఫీడింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 350 మంది పోలీసులతో బందో బస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. వీరు ఆలయం, గోదావరి నది తదితర ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం 70 కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తామని ఎస్పీ తెలిపారు. షీ టీంతో పాటు ప్రత్యేక పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు.ఆర్డీఓ మధుసూదన్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ, ఆలయ ఈఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాం నర్సింహా రెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, కౌన్సిలర్లుపాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో

# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** వాతావరణం కల్పించాలని పోలీస్ శాఖకు ఆదేశించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి మాల్ప్రాక్టీస్కు అవకాశం లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు అప్రమత్తంగా పనిచేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా రవాణా సౌకర్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పరీక్షల విభాగం డైరెక్టర్ నరేందర్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఉన్న నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రస్తుత సంవత్సరానికి టైం టేబుల్ విషయం ఖచ్చితంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల నిర్వహణలో గాని, ప్రశ్న పత్రాల నిర్వహణలో గాని వాటి సరఫరా నిర్వహణలో గాని ఎలాంటి నియమాలు పాటించాలో తెలిపారు. హాల్ టికెట్ నెంబర్ విషయంలోగాని, ఓఎంఆర్ షీట్ విషయాలు గానీ నిర్లక్షం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పరీక్షల అనంతరం ఓఎంఆర్ షీట్లు గాని, మిగిలిన ప్రశ్న పత్రాలను గాని ఏ విధంగా బట్వాడా చేయాలి అనే విషయాలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సంతకాలు ఎవరెవరు ఎక్కడెక్కడ చేయాలి అనే విషయాల మీద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్సర్ స్క్రిప్స్ మీడియంవైస్, సబ్జెక్టు వైస్, సెంటర్ వైస్ రెడీ చేసుకుని బ్రౌన్ పేపర్ తో ప్యాక్ చేసి అన్ని వివరాలు సరి చూసుకున్నాకే బట్వాడా చేయాలని తెలిపారు. సోషల్ మీడియా విషయంలో అత్యంత జాగ్రత్త ఉండాలని సూచించినారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఎస్ హెచ్ఐవిఆర్ జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకింగ్ (5 స్టార్ రేటింగ్) సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందజేశారు.డిఇఓ రాము, జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్, జిల్లా కోఆర్డినేటర్స్ లు, మండల విద్యాధికారులు, సిఎస్లు, డీఓలు, కస్టోడియన్లు, వాహన ఇంచార్జిలు, జిల్లా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21. మహిళలు టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డి ఆర్ డి ఏ పి డి కాలిందిని, ఏ ఎంసీ చైర్మన్ వైనాల రాజు, సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్ కోరారు. శనివారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో రెండో విడత మహిళలకు టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.ప్రభుత్వం మహిళలు స్వశక్తితో ఎదగాలని ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఈ టైలరింగ్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్క మహిళ దీన్ని సద్వినియోగం చేసుకొని పొదుపు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్, మాజీ ఉపసర్పంచ్ పోల్ దాసరి సాయికుమార్, ఏపీవో పద్మ, వివో లు హేమలత ,జ్యోతి ,రాజేశ్వరి ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ రిక్రూట్మెంట్ను సద్వినియోగం చేసుకోండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ : డిసెంబర్ 20.** నిరుద్యోగ యువత ఆర్మీ రిక్రూట్మెంట్ ను సద్వినియోగం చేసుకోవాలి అని కమాన్ పూర్ ఎంపీడీవో సాదినేని ప్రియాంక యువతను కోరారు. జిల్లా కలెక్టర్ పెద్దపల్లి దేశ రక్షణకు సంబంధించి ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ (అగ్ని వీర్) త్వరలో జరగబోవుచున్నది. దాని కొరకు గాను ఆసక్తి కల అభ్యర్థులు తేదీ ఈనెల 23. రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే వారికి తేదీ ఈనెల 25. రోజున రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ లో గల రాణి రుద్రమదేవి మైదానము నందు శారీరక దృఢ పరీక్షలు మరియు వైద్య పరీక్షలు నిర్వహించి అందులో అర్హులైన వారికి 90 రోజులపాటు ఉచిత శిక్షణ ఉచిత స్టడీ మెటీరియల్ తో పాటు హాస్టల్ ఫెసిలిటీ కల్పిస్తూ శిక్షణ ఇవ్వనున్నారు. రిజిస్ట్రేషన్ కొరకు పైన తెలిపిన గూగుల్ ఫామ్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసు కొనవచ్చును. గతంలో కూడా మన పెద్దపెల్లి జిల్లా గౌరవ కలెక్టర్ గారు ఇట్టి కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించినారు కావున ఆసక్తి గల అభ్యర్థులందరూ ఇట్టి అవకాశమును వినియోగించుకొని ఉద్యోగాలు పొందగలరని కోరనైనది.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని మృతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (21):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రనికీ చెందిన లక్కం రాజశేఖర్ (45 ) ఉరివేసుకుని మృతిచెందినట్లు ఎస్ ఐ నవిన్ కుమార్ తెలిపారు. శనివారం అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున జీవితంపై విరక్తి చెంది గత మూడు రోజుల క్రితం అతని భార్య తన తల్లి గారి ఇంటికి వెళ్లగా శుక్రవారం రాత్రి ఇంట్లో పడుకున్న తర్వాత ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంట్లోని ఫ్యాన్ కి లుంగీ సహాయంతో ఉరివేసుకుని మృతిచెందారు. శనివారం ఉదయం ఎంతసేపైనా మృతుడు ఇంట్లో నుండి బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన మృతుడి అన్న లక్కం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి చూడగా మరణించి ఉన్నట్లుగా గమనించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసు దర్యాప్తు ప్రారంభించినట్ల ఎస్ ఐ తెలిపారు.

## కోఆప్షన్ సభ్యులుగా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 21 :** మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బాగోజి ముఖేష్ ఖన్నా శనివారం డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి అనుబంధ విభాగమైన కాంగ్రెస్ సేవాదళ్ కాంగ్రెస్ విజయాలలో కీలక పాత్ర పోషిస్తుందని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో భర్తీ చేయబోవు నామినేటెడ్ పదవులలో, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్యను కోరారు. స్పందించిన నందయ్య పీసీసీ దృష్టికి, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిలకు తెలియ చేసి కచ్చితంగా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కలిపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ద్యావన్పల్లి రాజేందర్, నాగ భూషణం, వినోద్, గంగాధర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్ళ తేది పొడగింపు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 21.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మార్కెట్ కమిటీ పరిధిలోని శాతవాహన జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్లులో ఈనెల 23 నుండి 27 వరకు పత్తి విక్రయాల కోసం రైతులు స్లాట్ బుకింగ్ చేసుకొనుటకు కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ నిర్ణయించినట్లు ఏఎంసీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి తెలిపారు. ఆతరువాత రైతులు స్లాట్లు బుకింగ్ చేసుకొనుటకు వీలులేనందున ఈ పొడగించిన తేదీలలో స్లాట్ బుక్ చేసుకొని పత్తి విక్రయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సమతుల్య ఎరువుల వినియోగంద్వారా అధిక దిగుబడి

### రైతు శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రాజ్ కుమార్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (21):** సమతుల్య ఎరువుల వినియోగద్వారా అదిక దిగుబడి వస్తుదని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. శనివారం మండలం లోని వర్షకొండ గ్రామంలో రైతు వేదిక లో సమతుల్య ఎరువుల వినియోగం, నానో ఎరువులు, జీవ ఎరువులు మరియు నేల సార నిర్వహణ అంశంపై శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖద్వారా నిర్వహించారు. రైతులకు పంటల వారీగా సరైన ఎరువుల మోతాదులు, యూరియా అధిక వాడకం వల్ల కలిగే నష్టాలు, సమతుల్య ఎన్ పీ కె వినియోగం ప్రాముఖ్యత, సూక్ష్మ పోషకాల అవసరం గురించి వివరించారు. నానో యూరియా, నానో డీఏపీ వినియోగ విధానం, ఎరువుల ఖర్చు తగ్గించే మార్గాలు, జీవ ఎరువులు మరియు జీవ పురుగుమందుల ప్రయోజనాలు గురించి వివరంగా తెలియజేశారు. వరి కొయ్యలను కాల్చకుండా పొలంలో కలపడం ద్వారా నేల సారం మెరుగుపడుతుందని సూచించారు. అదే విధంగా వరిలో ప్రస్తుతం ఆశిస్తున్న మొగి పురుగు, ఇతర తెగుళ్లను నిర్మూలన కోసం పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి తెలియచేయడం జరిగినంది. రైతులు శిక్షణలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ పోనకంటి వెంకట్, ఉపసర్పంచ్ తుమ్మల జయ, ఎఇఓ సాయికృప,సాగర్ , వినోద్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదమా...హత్య ?

### -ఎర్దండి శివారులో వ్యక్తి అనుమానస్పద మృతి -సంఘటన స్థలన్ని పరిశిలించిన మెట్ పల్లి సిఐ అనిల్‌కుమార్







**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (21):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామ శివారులో అనుమానస్పద స్థితిలో ఎర్రోళ్ల లింబద్రి (51) మృతి చెందినట్లు పోలిసులు తెలిపారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మల్లపూర్ మండలం లోని మెగిలిపెట్ గ్రామనికి చెందిన మృతుడు లింబద్రి ఎర్దండి గ్రామం నుండి గత 20 సవత్సరాలక్రితం ఎర్రోళ్ల లక్ష్మీ తో వివాహం చెసుకున్నాడు. వారికి ఒక్క కుమారుడు లితిక్ (18),కుమార్తె రీతిక (15)లు ఉన్నారు గత కోన్ని సవత్సరాలక్రితం నుండి బార్య భర్తల మధ్య గోడవలజరుగుతున్న క్రమంలో ఎర్దండి లో పిల్లలతో మృతుడీ బార్య పిల్లలు ఉంటున్నారు. శుక్రవారం లింబద్రి వారి కుటుంభ్యులను కలిసెందుకు కుంటుబ కలహాలతో గత కొన్ని సంవత్సరాలుగా దురంగా వుంటు ఆమె తల్లిగారింట్లో తన పిల్లలతో పాటు జీవిస్తున్న తన బార్య వద్దకి తన బైక్ మీద ఏర్దండి గ్రామానికి వచ్చి భార్య ఎర్రోళ్ల లక్ష్మీ మరియు అతని పిల్లలతో తో గొడవ పడినాడనీ ఈక్రమంలో రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో మృతుడు లింబాద్రి గొడవ కారణంగా లింబాద్రి నీ అతని భార్య , పిల్లలు చంపి ఉండొచ్చని అనుమానం ఉన్నదని, గ్రామపంచాయతీ కార్యదర్శి పూదరి మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా శనివారం ఉదయం కేసు నమెదు చేసుకోని సిఐ అనిల్ కుమార్,ఎస్ ఐ నవిన్ కుమార్ లు ఘటన స్థలన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంబించారు.

# విద్యార్థులు కుంగ్-ఫూ, కరాటేలు నేర్చుకోవాలి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 21 :** విద్యార్థులు కరాటే, కుంగ్ పూ నేర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ పూ అకాడమీ ఆధ్వర్యంలో మార్చి 8వ తేది నుంచి ధర్మపురి పట్టణంలోని అమ్మ గార్డెన్స్ లో జరుగనున్న రాష్ట్రస్థాయి కుంగ్-పూ, కరాటే పోటీల పోస్టర్ ను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరాటే కుంగ్ పూ లు విద్యార్థినిలకు శారీరక రక్షణకు ఎంతో ఉపయోగపడు తుంది. వారిని వారు పలు సందర్భాల్లో రక్షించుకునేందుకు శరీర ధారుడ్యం కు ఉపయోగ పడుతుంది అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్న ట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఒలంపిక్ లో బంగారు పతాకాలు సాధించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలో రాష్ట్రస్థాయి క్రీడలు జరుగనుండడం అభినందనీయమన్నారు. టోర్నమెంట్ నిర్వాహకుడు కస్తూరి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 700 మందికి పైగా క్రీడకారులు టోర్నమెంట్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాదినేని రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు మంత్రి శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 20 :** మంథని నియోజకవర్గ ప్రజల ఆపద్బాంధవుడు మంత్రి శ్రీధర్ బాబు అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. శనివారం మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన అమ్మకుంటి హారిక అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. రెండు లక్షల రూపాయలు చెక్కు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.

## ఎల్లమ్మ ఆలయంలో గ్రానైట్ రాయి.

### -తల్లి జ్ఞాపకార్థం తనయుల ఔదార్యం



**చురకలు విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 21:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో తమ ఇంటి ఇలవేల్పు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్దే లక్ష్యంగా తమ తల్లి కీ,శే మేరుగు రామక్క జ్ఞాపకార్థం మార్చి నెలలో జరిగే ఎల్లమ్మ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని ఒక లక్ష విలువచేసే గ్రానైట్ రాయితో ఎల్లమ్మ ఆలయ గర్భగుడి ని సుందరంగా తీర్చిదిద్దినట్లు సోదరులు మేరుగు అశోక్,శోభన్ బాబు, నరేష్ లు తెలిపారు. గతంలో కూడా ఎల్లమ్మ ఆలయం చుట్టూ శ్రీరామ భక్తఆంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ మేరుగు నరేష్ గౌడ్ చోరువతో లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ సుమారు రూ.ఒక లక్ష యాభై వేల తో ఫ్లోరింగ్ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

## వాయిదా పడిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రోగ్రాం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరా వుపేట మండల కేంద్రానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, లు బయో గ్యాస్ ప్లాంట్ కు భూమి పూజ కార్యక్రమానికి ఆదివారం జరగవలసిన ప్రోగ్రాం వాయిదా పడినట్లు డిప్యూటీ సీఎం పిఎస్ టీ భాస్కర శర్మ తెలిపారు,

## కలెక్టర్‌ను కలిసినబుడిగ జంగాలు

### -20 ఏళ్ల నుంచి అక్కడే బతుకుతున్నాం బుడగ జంగాల ఆవేదన

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 21 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన బుడిగ జంగాల గుడిసెల ధ్వంసం పై కలెక్టర్ ను కలిశారు మాకు ఉండడానికి నివాస స్థలాలు ఇప్పించండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు 20 సంవత్సరాల నుండి ఇక్కడే ఉంటున్నాం ఇప్పుడు మమ్మల్ని



వెళ్ళిపొమ్మంటే ఎక్కడ బతికేది మా దారి ఎటువైపు అని కన్నీరుపెట్టుకున్నారు దీనిపై స్పందించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ వీరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు వెంటనే సర్వే చేసి నివేదిక పంపమని కింది అధికారులకు ఆదేశించారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన ఆనందిని

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి శంకర్ కూతురు నల్లవెల్లి ఆనందిని రాష్ట్రస్థాయి సీఎం క్రీడా పోటీల్లో బంగారు పతకం సాధించింది. శనివారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ 18 సంవత్సరాల విభాగంలో 400 మీటర్లలో రాష్ట్రస్థాయి బంగారు పథకం సాధించి కమాన్ పూర్ మండలం పేరును నలుగు దిక్కుల తెలిసేలా చేసింది.



ఆనందిని కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. ఆనందిని బంగారు పతకం సాధించడం పట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల గుండారం ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్, జిల్లా క్రీడల అధికారి సురేష్, పెద్దపల్లి అథెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య, కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య, కమాన్ పూర్ మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ గౌడ్, పి ఈ టి లు జావేద్, రేణుక, విష్ణు అభినందించారు.

# బస్టాండ్ క్యాంటీన్‌లో ఎలుకల స్వైరవిహారం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 21 :** ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బస్టాండ్ క్యాంటీన్లు ప్రస్తుతం అనారోగ్యానికి నిలయాలుగా మారుతున్నాయి. నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించే మెట్ పల్లి బస్టాండ్లోని క్యాంటీన్ పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది.







**ఎలుకల రాజ్యంగా బస్టాండ్ హోటల్ ..**

క్యాంటీన్ గదుల్లో, ఆహార పదార్థాలు నిల్వ చేసే చోట ఎలుకలు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రి వేళల్లోనే కాకుండా, పగటిపూట కూడా ఆహార గిన్నెలపై ఎలుకలు తిరుగుతుండటం గమనార్హం. వంట గదుల్లో పారిశుధ్యం కరువై, ఎలుకల విసర్జితాలు ఆహార పదార్థాల్లో కలిసే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాంటీన్ నిర్వాహకులు ఆహార పదార్థాలపై మూతలు పెట్టకపోవడం వల్ల అవి దుమ్ము, ధూళికి తోడు ఎలుకల బారిన పడుతున్నాయి. ఎలుకలు కొరికిన పదార్థాలను, అవి తిరిగిన గిన్నెలను సరిగ్గా శుభ్రం చేయకుండానే మళ్ళీ వంటలకు ఉపయోగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బస్టాండ్లో ధరలు భారీగా వసూలు చేస్తున్నప్పటికీ, నాణ్యమైన, శుభ్రమైన ఆహారాన్ని అందించడంలో మాత్రం నిర్వాహకులు పూర్తిగా విఫలమవుతున్నారు. ప్రయాణికులు దూర ప్రాంతాలకు వెళ్లే క్రమంలో ఆకలి వేసి ఇక్కడ తిందామంటే, పరిస్థితులు చూసి భయం వేస్తోంది. క్యాంటీన్లలో జరుగుతున్న ఈ అక్రమాలపై ఆహార భద్రతా అధికారులు అలాగే ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రయాణికుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ల ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఫిబ్రవరి 21:** మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ, కోరుట్ల మున్సిపాలిటీలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నూతన చైర్పర్సన్ వసంత తిరుమల గంగాధర్, వైస్ చైర్మన్ షాహేద్ ఉల్ ఆహద్ తమ తమ చాంబర్లలో సర్వమత గురువులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ ప్రార్థనల్లో ముస్లిం, హిందూ, క్రైస్తవ మత గురువులు పాల్గొని నూతనంగా ఎన్నికైన



ప్రజాప్రతినిధులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో హిందూ, ముస్లిం, క్రైస్తవులు అందరూ కలిసిమెలిసి జీవిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మార్గదర్శకత్వంలో అన్ని మతాలు, అన్ని కులాల ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. కోరుట్ల పట్టణ అభివృద్ధిని వేగవంతం చేసి, మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ వార్డుల్లో వెంటనే తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పాత కక్షలతో దాడి మహిళకు తీవ్రగాయాలు, నిందితుడు అరెస్ట్

**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఫిబ్రవరి 20 :-** జోగిన్పల్లి గ్రామంలో ఈ నెల 20వ తేదీ సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో పాత కక్షల నేపథ్యంలో దాడి ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నల్ల నవీన్ (తండ్రి: గంగాధర్) అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన ముక్కెర గంగారెడ్డి పై పగ పెంచుకుని, అతను ఒంటరిగా ఉన్న సమయంలో చేతులతో దాడి చేశాడు. అంతటితో ఆగకుండా, రాత్రి సుమారు 9 గంటల సమయంలో ముందుగా తెచ్చు



కున్న కత్తితో ముక్కెర గంగారెడ్డిని హత్య చేయాలనే ఉద్దేశంతో అతని ఇంటికి వెళ్లాడు. అయితే గంగారెడ్డి ఇంట్లో లేకపోవడంతో, అక్కడ ఉన్న అతని తల్లి ముక్కెర వెంకటరాజు నామే నల్ల నవీన్‌ను కత్తితో మా ఇంటికి ఎందుకు వచ్చినావని ప్రశ్నించింది.దీనికి ఆగ్రహించిన నల్ల నవీన్ ఆమెపై కత్తితో దాడి చేయగా, తలకు, ఎడమ చేయికి, ఎడమ కాలుకు తీవ్ర రక్తగాయాలు అ య్యాయి. గాయపడిన మహిళ కుమారు డు ముక్కెర గంగారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడు నల్ల నవీన్ (వయసు: 30 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాల) ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## అమ్మ మృతితో అనాథగా అంగవైకల్యుడు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 21 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన చిట్టి అమృతమ్మ (78) అనారోగ్యంతో బాధపడుతూ తన కూతురు ఇంట్లో మృతి చెందింది.. చిట్టి అమృతమ్మకు కూతురు కుమారుడు శంకర్ మూగ, చెవిటితో పుట్టాడు.. 56 ఏండ్లుగా తనకు మాటలు రాకపోవడంతో తనే అన్ని సపర్యాలు చేస్తూ వచ్చింది.. శంకర్ కు పింఛన్ రాకపోవడంతో గతంలో అనేకసార్లు నాయకులతో మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయింది.. గత మూడు నెల క్రితం అమృతమ్మ అనారోగ్యానికి గురి కావడంతో తన కూతురు ఇంటికి తీసుకెళ్లి అక్కడే చికిత్సను అందించింది ఇవాళ ఆమె మృత్యువాత పడడంతో శంకర్ అనాథగా అయ్యిండని తనను ఎవరు చూసుకోవాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# బాలవికాస సేవా కార్యక్రమాలు అభినందనీయం

**-హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని**

**-బాల వికాస ఆధ్వర్యంలో.. అనాథ పిల్లల జన్మదిన వేడుకలు**





**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ ఫిబ్రవరి 21 :** బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న విస్తృత సేవ కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసనీయమని హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. బాలవికాస ఆధ్వర్యంలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలు శనివారం స్థానిక ప్రతాప సాయి రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని,కౌన్సిలర్లు బోరగాల మొగులయ్య,సొల్లు సునీత, రంగయ్య పల్లి సర్పంచ్ రజిని,ఎలబోతారం సర్పంచ్ నమిండ్ల రవీందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుహాసిని మాట్లాడుతూ.. బాలవికాస అంటే తెలియని వారు ఉండరని..ఆ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అనాథలకు విద్యార్థులకు మహిళలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు.బాలవికాస ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల కు తమ సహకారం ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలవికాస సంస్థ ప్రోగ్రాం మేనేజర్ శ్రీలత ప్రతాపరెడ్డి, కోఆర్డినేటర్లు జ్యోతి, అమూల్య మాట్లాడుతూ బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలథెరిసా ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నారని, అనాథ వృద్ధులకు పిల్లలకు 25 ఏళ్లుగా సహాయం అందిస్తున్నారని ప్రశంసించారు. వితంతువులను చేరదీసి అండగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళలకు విద్యార్థినిలకు నెలసరి సమస్యలపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత సేవకులు విద్య ఆరోగ్యం పై సూచనలు ఇచ్చారు. సుమారు వెయ్యి మంది మహిళలు ఈ కార్యక్రమానికి హాజరై తమ ఒకరోజు వేతనాన్ని విరాళంగా అందించారు. అలాగే మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని రూ. 5 వేలు విరాళంగా ఇచ్చారు. కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ హాలు ఉచితంగా మహిళలకోసం ఏర్పాటు చేసారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మహిళలకు వెయ్యి మందికి బహుమతులు అందజేశారు. వీరికి బాల వికాస ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సెంటర్ మేనేజర్ ఖాజాబీ, రజిత, కళ్యాణి, హైమావతి, జమ్మికుంట సెంటర్ మేనేజర్ సులోచన, సుమలత, ఆసియా, స్వాతి, మేనేజర్ రామారావు, సిస్టర్ మరియా, ప్రేమ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేసే

# హెలిపాడ్ స్థలాలను పరిశీలించిన ఆర్డిఓ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 :** గంభీరావుపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పంతులు గారి తోట లో తెలంగాణరాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆదివారం బయోస్రాటమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కాంప్రెస్ట్ బయోగ్యాస్ సిబిజి ప్లాంట్ కు భూమి పూజ చేసే స్థలాన్ని హెలిపాడ్ స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి సిరిసిల్ల ఆర్డిఓ శనివారం పరిశీలించారు, అక్కడ తహాసిల్దార్ మారుతీ రెడ్డి ఆర్ అండ్ బి ఈ ఈ నరసింహచారిలతో పాటు పోలీస్ శాఖ,రెవిన్యూ అధికారులు ఉన్నారు.ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు భూమి పూజ కార్యక్రమాలు ఉంటాయి అనంతరం జరిగే సభకు దత్త సాయి కళ్యాణ మండపంలో జరిగే సభకు విశిష్ట అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు సభకు అధ్యక్షత వహిస్తారు, గౌరవ అతిథిగా రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రత్యేక అతిథిగా రాష్ట్ర ఎస్సీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ప్రముఖ అతిథి తెలంగాణ రాష్ట్ర గౌరవ ప్రభుత్వ సలహాదారు హర్కారా వేణుగోపాల్ రావు గౌరవ ఆహ్వానితులుగా స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్ ప్రత్యేక ఆహ్వానితులుగా కలెక్టర్ గరీమా అగర్వాల్ జిల్లా ఎస్పీ గీత మహేష్ బాబాసాహెబ్ బయో స్రాటం టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సీఈవో తోలేటి నరసింహారావు లు పాల్గొంటారు.



# మతీన్ అండ్ ఫ్రెండ్స్ అన్నదాన కార్యక్రమం అభినందనీయం

**-డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్**





**చురకలు ప్రతినిధి, కరీంనగర్, ఫిబ్రవరి 21 :** మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీక్లీ మార్కెట్ ప్రాంతంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ అన్నారు.శనివారం నగరంలోని వారాంతపు అంగడి చౌరస్తాలో మతిన్ అండ్ ఫ్రెండ్స్ తరఫున ఈవారం మహమ్మద్ నసిహుద్దీన్ సిద్ధిఖీ తరపున 219వ అన్నదాన కార్యక్రమానికి డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.మానవసేవయే మాధవసేవానే దృక్పథంతో పేదల ఆకలి తీర్చడం ఒక బృహత్తర కార్యక్రమాన్ని ఈ కార్యక్రమాన్ని యజ్ఞంలో ప్రతి వారం క్రమంతప్పకుండా నిర్వహిస్తున్నటువంటి మతిన్ అండ్ ఫ్రెండ్స్‌ను మిత్ర బృందాన్ని అభినందించారు.భవిష్యత్తులో తాము సైతం సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు.దాదాపు 30ప్ మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ తాడ వీరారెడ్డి అధ్యక్షుడు,సెక్రెటరీ ఎండి.మతీన్, మిత్ర బృందం,అబ్దుల్ మజీద్,నజీబ్, షకీల్, నయిమ్, అంజద్, సలామ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని తీర్చడానికి 5 కొత్త మోటార్లు మంజూరు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 :** గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీలో 9,10వ వార్డ్ లలో నెలకొన్న నీటి ఎద్దడిని తీర్చడానికి నా వంతు భాద్యతగా గ్రామ పౌరునిగా మా ప్రియతమ నాయకులు కేకే మహేందర్ రెడ్డి అన్న సహకారంతో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే 5 కొత్త మోటార్లను మంజూరు చేయించి శనివారం స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డిస్థానిక వార్డు సభ్యులతో కలిసి బిగించడం జరిగిందని గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విపుల్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 21 :** అభివృద్ధికి మారుపేరు శ్రీధర్‌బాబు అని కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం ఏడవ వార్డు సభ్యుడు పంజా సాయిరాంగౌడ్ తెలంగాణ ఐటి మరియు పరిశ్రమలశాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటాన్ని సర్పంచ్ సత్యనారాయణ గౌడ్‌కు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. మంథని అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు అని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండారం ఉపసర్పంచ్ రాజేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు మల్యాల మహేష్‌గౌడ్,9వ వార్డు సభ్యుడు పచ్చునూరి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కరీంనగర్‌లోనే ఫేమస్ తాజ్ హరీస్

**-కార్ఖానాగడ్డలో స్టాల్లో అందుబాటులో**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, ఫిబ్రవరి 21 :** నగరంలోని కారఖానా గడ్డ మహమూదియా మస్జిద్ ఎదురుగా సోమవారం తాజ్ హరీస్ ను ప్రొప్రైటర్ ప్రొఫెషనల్ చెఫ్ తాజ్ భాయి ప్రారంభించారు.ఈసందర్భంగా తాజ్ మాట్లాడుతూ శుచి, శుభ్రత తో పాటు మంచి ప్రమాణాలతో సేవలు అందించినప్పుడే ప్రజల మన్ననలు పొందుతామన్నారు.సరసమైన ధరలకు హరీస్ ను అందుబాటులో ఉంచామని సామాన్యులకు సైతం హరీష్ ను విక్రయించాలని సంకల్పంతో ప్రారంభించినట్లు తెలిపారు.



# గొర్రె మేకల అంగడిని ప్రారంభించిన సర్పంచ్

**-ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కళాశాల సాధు వెంకట్రెడ్డి ఐటిఐ కాలేజీ మధ్య సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి పక్కన గల ఖాళీ మైదానంలో శనివారం గొర్రె మేకల అంగడిని ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాట్లాడుతూ గొర్రె మేకల వ్యాపారులు గొర్రె మేకల పెంపకం దారులు యాదవ ఆరే కటికే సోదరులు ప్రతి శనివారం జరిగే అంగడిలో అందరికీ అందుబాటులో కొనుగోళ్ళు అమ్మకాలు సాగించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. అంగడిలో అందరికీ కనీస సౌకర్యాలు కల్పిస్తామని వ్యాపారులు యాదవ ఆరెకటిక సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎం సి చైర్మన్ షేక్ సాబేర బేగం , సర్పంచులు దోమ్మాటి నరసయ్య శరవిందు ఉప సర్పంచ్ బంధారపు బాల్రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు , సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు బండారి బాల్రెడ్డి మీసం రాజ్యం, ఎడ్ల సందీప్ వంగ గిరిధర్ రెడ్డి నరసింహారెడ్డి, నవజీవన్ రెడ్డి నేవూరి శ్రీనివాస్ రెడ్డి , బొల్లు భూమయ్య యాదవ్ సందుపట్ల లక్ష్మారెడ్డి పందిళ్ల పరిశ్రమలు గౌడ్ పారిపెల్లి సంజీవరెడ్డి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

**-పెళ్లికి సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు వి.ఎస్. ఎస్.ఎస్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా, సురభి శ్రీధర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 21 :** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం .రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన గున్నాల రమ - శ్రీనివాస్ దంపతుల ప్రథమ పుత్రిక వివాహం రామగుండం పెద్దంపేట్ ప్రాంతానికి చెందిన యువకునితో ఈ నెల 22న, ఉదయం 10 గంటల 41 నిమిషాలకి నిశ్చయముగా, పెండ్లి ఖర్చులకోసం అమ్మాయి తల్లిదండ్రులు దాతల సహకారం కోసం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ. ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ కోరగా తన వంతు సహాయముగా దాతల సహకారంతో కొంత ఆర్థిక సాయం అందించడం జరిగింది. శనివారం గోదావరిఖని తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన సంస్థ ఆర్గనైజర్ ఏకు సమ్మయ్య -రాజకుమారి దంపతులతో పాటు వాళ్ళ కుమారుడు ఏకు అరవింద్ అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో తమ సంస్థ ఆర్గనైజర్లు తమ వంతు సహాయ సహకారాలుగా సహాయ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆడబిడ్డ పెళ్లికి సహాయం అందించాలని కోరగానే సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకుంటున్నానని సురభి శ్రీధర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయముగా నిస్సహాయులకు, నిర్భాగ్యులకు, పేదింటి అమ్మాయిల పెళ్లిళ్లకు సహాయంఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవితోపాటు,అమ్మాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి21 :**

ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామములో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో కస్తూరి ఇంద్రసేనారెడ్డి కి చెందిన పశువుల పాక నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్ శనివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రాజు పంచాయతీ కార్యదర్శి కృష్ణ మాజీ ఉప సర్పంచ్ కస్తూరి ప్రవీణ్ రెడ్డి వార్డ్ మెంబర్స్ మరుపు బాల్చందర్ రెడ్డి శ్రీనివాస్ కస్తూరి చెంద్రరెడ్డి కస్తూరి రాజకర్ణకర్ రెడ్డి సాగర్ క్రాంతి గరిపల్లి మేడికల్ సంతోష్ అంజి పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యూత్ ప్రెసిడెంట్‌గా అమ్మల రంజిత్



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 21 :**

వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో శనివారం శ్రీకృష్ణ యూత్ క్లబ్ సభ్యుల ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా అమ్ముల రంజిత్ యాదవ్,ఉపాధ్యక్షులుగా బండ శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎనగంటి కుమార్, కోశాధికారిగా ఎనగంటి అనిల్,సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎనగంటి అనిల్,సలహాదారుగా బండరాజు,కార్యదర్శిగా గుంపుల రాజు లను మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ......తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతుగా సహకరినందిస్తానని పేర్కొన్నారు.

## జిల్లాలో ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 :** ఆదివారం రోజున గంభీరవుపేట మండలంలో ఉపముఖ్యమంత్రి,మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. పర్యటన దృష్ట్యా గంభీరవుపేట మండలంలో ఏర్పాట్లను,హెలిప్యాడ్‌ను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చేయూత మిత్ర ఫౌండేషన్ తరపున నిరుపేద కుటుంబానికి 17000 వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కంచర్ల కిషన్ ఇటీవల మరణించారు. ఆయనకు ముగ్గురు చిన్న ఆడపిల్లలు ఉండడంతో ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన చేయూత మిత్ర ఫౌండేషన్ తరపున కంచర్ల కిషన్ కుటుంభానికి 17000/-వితరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి,సభ్యులు జవాజీ మహేందర్ గౌడ్,తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, గన్నా మల్లారెడ్డి, కోల చంద్రశేఖర్ గౌడ్,గంప శంకర్,పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి పురోగతి ప్రతి ఒక్కరి బాధ్యత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పాలకుర్తి)ఫిబ్రవరి 21 :** పాలకుర్తి మండల గ్రామ సర్పంచుల మరియు వార్డు సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధ్యర్యంలో మహిళా శిశుసంక్షేమశాఖ సేవల గురించి వార్డు సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ శ్రీమతి అలేఖ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అందించే సేవల గురించి వివరించారు. పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికహారం గురించి,మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత సఖి సేవలు,బాల్య వివాహ నిషేధ చట్టం గురించి,మరియుఖీ=ూ స్వర్ణలత వృద్ధులకు,వికలాంగులకు సంబంధించిన సేవలు వాటి వినియోగం,1098 సూపర్వైజర్ సతీష్ మాట్లాడుతూ బాలలరక్షణ, సంరక్షణ,డి అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల మత్తు పదార్థాల వినియోగం నష్టాల వంటి అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి శశికళ,ఎంపీఓ సుదర్శన్,అంగన్వాడీ సూపర్వైజర్లు,టీచర్లు,ఎన్జీవో సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శిలు మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**- సర్పంచ్ చిందం మహేష్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 21 :** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని పన్నూరు సర్పంచ్ కింద మహేష్ పటేల్ అన్నారు. శనివారం రామగిరి మండలం పన్నూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్ పల్లె ఫ్లాట్‌లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి టెంపుల్ పరిసర ప్రాంతంలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ళ చెట్లు మరియు పొదలను ట్రాక్టర్‌కు అమర్చిన బ్లేడ్ సహాయంతో తొలగించే శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పన్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిందం మహేష్ స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసర ప్రాంతం పరిశుభ్రంగా లేకపోవడంతో భక్తులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో తక్షణమే స్పందించి శుభ్రత పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత మరియు ప్రజల సౌకర్యమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలోని దేవాలయాలు, కాలనీలు మరియు ఇతర ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచేందుకు నిరంతరం చర్యలు కొనసాగిస్తామని వెల్లడించారు. గ్రామస్థులు ఈ చర్యలను అభినందిస్తూ సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆ మూడు వార్డుల్లో 100% పన్నుల వసూలు

**-సిబ్బందిని సన్మానించిన కమిషనర్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 21 :** హుజురాబాద్ పట్టణంలోని మూడు వార్డుల్లో 100% ఇంటి పన్నులు, ఇతర పన్ను వసూలు అయ్యాయి. మూడు వార్డులకు సంబంధించిన వార్డు అధికారులు ఏల్పుల బాపు, ఖలీల్ మహమ్మద్, బండ మోహన్ లను మున్సిపల్ కమిషనర్ మసాద్ అహ్మద్ సయ్యద్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. మున్సిపల్ అభివృద్ధికి పన్నుల వసూలు ఎంతో ముఖ్యమని కమిషనర్ అన్నారు. మార్చి 31 లోపు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున మొత్తం పన్నుల వసూలుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. పన్నులు 100 శాతం వసూలు చేస్తే మునిసిపాలిటీకి పేరు వస్తుందని, సిబ్బందికి కూడా గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. గతంలో నూ మున్సిపాలిటీ 100% పన్నుల వసూలు చేసి అవార్డు పొందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, రెవిన్యూ



ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి చెందాలంటే పాలకవర్గం కీలక పాత్ర

**-ఎంపీడీవో గంభీర్ రావు పేట తిరుపతి**

**-ధ్రువీకరణ పత్రాలు అందజేసిన మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 21 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాలకవర్గానికి అంతర్గాం ఎంపీడీఒ గాంభీరావుపేట తిరుపతి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుపతి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామ పాలకవర్గం ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని, గ్రామపాలకవర్గ సభ్యులకు పరిపాలనపై అవగాహన చేస్తూ, వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పిస్తూ. అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్న నాడే గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీకి ప్రభుత్వము నుండి వచ్చే నిధులను దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవాలని, గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లు కీలకపాత్రవహించాలి. ఉదాహరణకు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు త్రాగునీరు, డ్రైనేజీ సమస్య, వీధుల వెంబడి చెత్త, చెదారం లాంటి సమస్యను ప్రతిరోజు క్రమం తప్పకుండా మరమ్మత్తులు చేపించాలని అలా జరిగినప్పుడే గ్రామం సశశ్యామలంగా, గ్రామంలోని ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతారని అలాంటప్పుడే మన గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందినట్టుగా మనం గ్రహించాలని మండలంలోని పాలకవర్గ సభ్యులకు మండల ప్రజా పరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడినటువంటి గ్రామ పాలకవర్గం ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఈరోజుతో శిక్షణ శిబిరం పూర్తి కావడం జరిగింది. ఈ సందర్భంగా గోలివాడ వార్డు సభ్యులు మండలంలోని వార్డు సభ్యుల తరఫున గత ఐదు రోజులుగా జరిగినటువంటి శిక్షణ శిబిరం కోసం, ప్రజా పరిషత్ అధికారి తిరుపతి, శిక్షణ నిర్వాహకులు ఇచ్చినటువంటి సందేశాన్ని దృష్టిలో పెట్టుకొని వార్డు సభ్యుడు ఆవుల విజయ్ పాల్ యాదవ్ మాట్లాడుతూ మేము గ్రామంలో ప్రజల చేత ఎన్నుకోవడం జరిగింది. మాకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో గ్రామంలో ఒక పాలకవర్గ సభ్యులుగా ఎలాంటి మా వీధులను నిర్వహించాలో మాకు అధికారులు అవగాహన తెలపడం జరిగింది. అధికారులు ఇచ్చినటువంటి శిక్షణ శిబిరంలో మేము మా గ్రామంలో ఎలాంటి పనులు చేయాలి ప్రజలకు ఏ విధంగా సహాయ సహకారాలు అందించాలో మాకు తెలియని విషయాలను క్లుప్తంగా తెలపడం జరిగింది దీనికి మేము మా గ్రామంలో మా గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి మా పాలకవర్గం ముందుంటామని, మాకు సూచించినటువంటి పనులను గ్రామంలో చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని మండలంలోని పాలకవర్గం తరుపున తన అభిప్రాయాన్ని తెలియజేసిన గోలివాడ గ్రామ వార్డు సభ్యుడు ఆవుల విజయపాల్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంల మండల ప్రజా పరిషత్ అధికారి గాంభిరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, మామిడి కరుణాకర్, ఏపీఓ రమేష్ శిక్షణ నిర్వాహకులు ఎన్ రాజిరెడ్డి ,కే రమేష్, సాగర్ రావు, ప్రసాద్ ,మోహన్, వివిధ గ్రామాల కార్యదర్శులు, గ్రామాల పాలకవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మిత్రుడి కూతురి వివాహానికి సహాయం



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి 21 :** బాల్యమిత్రుడు కూతురు వివాహానికి స్నేహితులు అండగా నిలిచారు. 1997- 98 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన రామడుగు మండలం గోపాల్ రావు పేట వాస్తవ్యుడు బొల్లిపెల్లి శ్రీనివాసు కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందాడు. పేద కుటుంబం కావడంతో బాల్య మిత్రులందరు శనివారం జగిత్యాల లో జరిగిన స్నేహితుడి కూతురూ సాక్షిత- వినయ్ వివాహానికి హాజరై ఆర్థిక సహాయం అందించారు. 41,516 నగదును అందజేసి వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పీఏ కొండా పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్నేహితులు ఎండి జాకీర్ హుస్సేన్ గంగాధర రమేష్ బాబు,మందల శ్రీనివాస్ రెడ్డి నరేందర్ రెడ్డి బోనగిరి కొండాల్ ఇనుగుర్తి వెంకటేశ్వర్లు మడ్డి శ్రీనివాస్ గర్వందుల అంజయ్య కాల్వ నాగరాజ్ దూలం మహేష్ గౌడ్ చాడ ప్రేమ్ చందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 1989 నుండి 2026 పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి, 21 :** ఈరోజు సెంట్ ఆల్ఫోన్స్ ఫాదర్ టీ.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్కూలు స్థాపించిన సంవత్సరం 1989 బ్యాచ్ నుండి 2026 బ్యాచ్ వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థుల సమ్మేళ కార్యక్రమంలో 1989 నుండి 2026 వరకు 37 సంవత్సరాల చదువుకున్న విద్యార్థులు పాల్గొని తమ స్కూల్లో గడిచిన పాత జ్ఞాపకాలను అందరితో పంచుకొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం 1993-1994 బ్యాచ్‌కు చెందిన 71 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణిత సాధించి స్కూల్ పేరును స్టేట్ ఫస్ట్ ప్లేసులో సాధించామని గర్వంగా చెప్పారు. అనంతరం ఫాదర్ టి సంతోష్ కుమార్ పూర్వ విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఫాదర్ టి సంతోష్ కుమార్‌ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, పెద్ది మల్లికార్జున్, కృష్ణ ప్రసాద్ రాజు, పూర్ణచందర్, ఈగ సంతోష్, ఎస్ ఎస్ అరుణ్ కుమార్, డాక్టర్ అనిల్ కుమార్, సుమన్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహానికి బియ్యం అందచేసిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 21 :** తంగళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో కెసిఅర్‌నగర్ 5వ వార్డులోనీ మెరుగు వెంకటేశం కూతురి వివాహానికి 50 కిలోల బియ్యం అందచేసిన ఇందిరమ్మ కాలనీ గ్రామసర్పంచ్ గడ్డం రచన మధుకర్ (చోటు ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు కొండ భరత్ విఓఏ సామల లాస్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ హేమంత్, బైరీ రమేష్, సంకరీ శ్రీనివాస్, బూర్ల సాయికృష్ణ, ఖాజా, మల్లిఖార్జున, సామల సిద్ధిరాములు, పురాణం రవి ,బల్ల కృష్ణ, మంచికట్ల ప్రసాద, బల్ల కవిత, సామల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్లాంట్‌కు భూమి పూజ

**-మాజీ శాసనసభ్యులు, బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కటకం మృత్యుంజయం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 :** రోజుకు 10 టన్నుల కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్లాంట్‌కు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా భూమిపూజ చేసుకోబోతున్నామని మాజీ శాసనసభ్యులు బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కటకం మృత్యుంజయం వెల్లడించారు, గంభీరావుపేట మండల కేంద్రంలోని పంతులు తోటలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆదివారం భూమి పూజ చేసుకోబోతున్నామని శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కటకం మృత్యుంజయం ప్రకటించారు. ప్రస్తుతం సిఎన్జి గ్యాస్ భారతదేశానికి విదేశాల నుంచి ఎక్స్పోర్ట్ చేసుకుంటున్నాం.విదేశాల నుండి ఎక్స్పోర్టును తగ్గించి భారతదేశం లోనే తయారు చేయాలనే కృతనిచ్చేయంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టుదలతో ఉన్నాయన్నారు.సేంద్రీయ పద్ధతుల ద్వారా బయోగ్యాస్ తయారు చేయాలని ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం చాలా ప్రోత్సాకాలని ఇస్తుందన్నారు.విదేశీ మారక ద్రవ్యం మన దగ్గర తగ్గించాలనే కేంద్రప్రభుత్వం టార్గెట్గా పెట్టుకుందన్నారు.బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఉత్పత్తులను కోరమండల్ పెస్టిసైడ్ వారు మార్కెటింగ్ చేస్తున్నారన్నారు , ఈ ప్లాంట్‌కు స్థలం తాను ఇవ్వడం జరిగిందని సూపర్ నేపియర్ గడ్డిని ఈ ప్రాంతంలో కొందరు రైతులు పండిస్తూ పాడి గేదెలకు పెడుతున్న అనుభవం ఉందని రైతులు సూపర్ నేపియర్ గడ్డిని ఒకసారి పెడితే 10 సంవత్సరాల వరకు గడ్డిని పెంచవచ్చున్నారు దీనికి కోతుల బెడద ఏలాంటి రోగాలు రావని పండించడానికి 1,000ఎకరాల రైతుల భాగస్వామ్యాన్ని ఒప్పందం ద్వారా తీసుకుంటామన్నారు,నీరు మరియు భూ వనరులను,ప్రధాన ఓడరేవులకు సామీప్యతను మరియు ఇతర పంటలను ప్రభావితం చేసే స్థానిక కోతుల బెడదఉండదని ఏలాంటి రోగాలు రావని నీటిని మాత్రం సమృద్ధిగా వాడాలన్నారు ప్రాజెక్ట్ వ్యయం ?90 కోట్లు, రుణం ఈక్విటీ ద్వారా నిధులు సమకూరుతాయన్నారు.సి.బి.జి అమ్మకాల ఆధారంగా కిలోకు 74 చొప్పున సంవత్సరానికి సుమారు 35% నికరలాభం అంచనా వేయబడుతుందని సేంద్రీయ ఎరువుల ఉప ఉత్పత్తులను అమ్మడం ద్వారా గణనీయమైన అదనపు ఆదాయం ఆశించబడుతుందని, బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్. లిమిటెడ్ తెలంగాణలోని హైదరాబాద్‌లోని జీడిమెట్లలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో డైరెక్టర్ తోలేటి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ గమ్రుపేట మండల అధ్యక్షులు అమీద్ నాయకులు ఓరుగంటి తిరుపతి, బండారి బాలెడ్డి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐమాక్స్ లైట్లు ఏర్పాటుచేసిన సర్పంచ్ ,ఉపసర్పంచ్

**-ఆనందాన్ని వ్యక్తం చేసిన ముస్లిం సోదరులు**

**-రంజాన్ పండగ కానుక**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ముస్లిం సోదరులు జామ మసీదులో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని శనివారం ఉదయం అడిగిన వెంటనే సాయంత్రం కల్లా సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి- శ్రీనివాస్ రెడ్డి - ఉప సర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి లు సొంత ఖర్చులతో కలిసి ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు, రంజాన్ మాసంలో మసీదు ఆవరణంలో చీకటిగా ఉండడంతో ముస్లిం సోదరులు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్-ఉప సర్పంచ్ ను కోరగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు,ముస్లిం సోదరులు సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో జామ మసీద్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖలీద్, వహీద్, అశ్వక్, ఇజాజ్, జహ్వార్, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సిద్దమౌతున్న నాగపెల్లి లక్ష్మి నరసింహస్వామి ఆలయం





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 21.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామ శివారు గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రతియేడులాగే ఈనెల 27 నుండి మార్చి 04 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందు కు ఆలయ కమిటీ భక్తుల సౌఖర్యార్థం ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపట్టింది. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతూ అంచలంచలుగా ఆలయం అభివృద్ధిచెందుతుంది. భక్తుల ఆదరణ,ఆలయకమిటీ, పురప్రము ఖులసేవలతో ఆలయం నిత్య నూతనంగా అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని చెప్పవచ్చు. ఆహ్లాదకర వాతావరణం, యాదాద్రి ని తలపించే గుట్ట ప్రాంతపరిసరాలు భక్తులనుకట్టిపడేస్తున్నాయి.ఆలయ నిర్వాహకులు ప్రతి పౌర్ణమి నాడు నిర్వహిస్తున్న స్వామివారి గిరిప్రదక్షణ కు అత్యంత భక్తుల ఆదరణ లభిస్తుంది. బ్రహ్మోత్సవాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 27 శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమయ్యి సాయంత్రం 6,35 గంటలకు శ్రీ లక్ష్మి నరసిం హ స్వామి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.28 న, ప్రత్యేక పూజలతోపాటుఅశ్వవాహనోత్సవం, సర్వదేవత ఆహ్వానం, సర్వదైవిక హోమం. మార్చి 01 న,ప్రత్యేక పూజలు, సాయంత్రం 4,35 గంటలకు గిరిప్రదక్షణ, మార్చి 02 న,ప్రత్యేక పూజలు, ఉదయం 10,30 గంటలకు ఎడ్లబండ్ల పోటీలు, మార్చి 03 న, గ్రహణం సందర్బంగా ఉదయం 11,59 నుండి రాత్రి 7,30 వరకు ఆలయం మూసివేత,తర్వాత సంప్రోక్షణ, మార్చి 04 న, ఉదయం ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం, 4,35 గంటలకు స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈకార్యక్ర మాలు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నా రాయణ రామానజచిన్నజీయర్ స్వామి మంగళ శాసనములతో ఉ" వే "జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో నిత్య అభిషేకం, హోమాలు నిర్వహించను న్నారు. ఇట్టి జాతర ఉత్సవాలను విజవంతం చేయడాని కి ప్రతి ఒక్కరు సహకరించాలని, భక్తులకు ఎలాంటి అసౌఖర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, గ్రామ సర్పంచ్ కుమ్మరి సునిత, ఉపాధ్యక్షులు పాదం సురేష్, కోశాధికారి తరాల్ల శివకుమార్, గౌరవ అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్, పూదరి రమేష్, అర్చకులు జగన్నాథం వినయ్, ఆలయ ధర్మకర్తలు దాసారపు రాంచందర్ రావు, అన్నమనేని గజేందర్ రావు, గౌరు లక్ష్మీనారాయ ణ కోరుతున్నారు.

# సెంటినరీ కాలనీలో దారుణం



**-పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 20 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీకాలనీలో శనివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. బేగంపేట గ్రామానికి చెందిన మొలుగూరి కొమురయ్య(60) అనే వ్యక్తి కత్తిపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం సుల్తానాబాద్ మండలం నారాయణరావుపేటకు చెందిన కొమురయ్య తమ్ముడు సత్తయ్య సెంటినరీకాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న పెళ్లి వేడుకకు హాజరయ్యాడు. ఈ సమయంలో వారి బంధువు పాత విభేదాల కారణంగా అతనిపై కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించాడు.ఈ దాడి చేయగా సత్తయ్య కుడి చెయ్యికి గాయమైంది.ఈ ఘటనను గమనించిన కొమురయ్య మధ్యలోకి కెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేయగా, దుండగుడు అతనిపైనే కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన కొమురయ్య ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న రామగిరి పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ఐ టి శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బేగంపేట గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బుర్ర రాజకోమురయ్య అనే వ్యక్తి తన భర్తపై కత్తి తో దాడి చేసి హత్య చేశాడని మృతుడు కొమురయ్య భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాద్ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన

# కౌన్సిలర్ సురేందర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 20 :** పెద్దపల్లి మున్సిపల్ 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శనివారం హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్ లలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎన్నికల్లో సురేందర్ కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో రెబల్ గా పోటీ చేసి విజయం సాధించారు. మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకి అందించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని సురేందర్కు సూచించారు. తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు సురేందర్ తెలిపారు. ఆయన వెంట కమాన్ పూర్ మాజీ ఎంపీపీ తోట చంద్రయ్య ఉన్నారు.